కాలేజీ బెల్ మ్రోగింది;

లెక్చరరు బయటి కెళ్ళగానే స్టూడెంట్సు పుస్తకాలు తీసుకుని బయటికి వచ్చారు; రాము కూడా తన పుస్తకాలు పట్టుకుని గేటు దాటాడు.

వెనక నుండి కారు హారన్ వినిపించడంతో ఆలోచనలో వున్న రామూ వులిక్కిపడి ప్రక్కకు తప్పుకున్నాడు.

# రెండ్రూపాయలు

— చిన్నకోట సుశీలాదేవి

**రాము వులిక్కిపడ్డాడు! క్షణం వుక్కిరి బిక్కిరయ్యాడు, కంగారుని కప్పి పుచ్చుకుని కోపంతో ఎగిరాడు నాకెందుకు డబ్బు వన్నడుగు తావేం? ఈ ఇంట్లో వున్నది నేనొక్కడినేనా? నీ మిగిలిన అయిదు మంది సంతానాన్ని అడుగు. చీ! ఈ ఇంట్లో ఎప్పుడూ ఏదో గొడవే!**

రాము ప్రక్కనే నడుస్తున్న కృష్ణ—

"రామూ! రేపటి నుండే ఎగ్జామ్స్ కదరా! చదువుకుందాం! రాత్రికి మా ఇంటికి రాకూడదూ!" అనడిగాడు!

"చూద్దాంలే!" అంటూ గబగబా నడిచి సాగాడు రాము!

రోడ్డు మీది వాహనాలు దాటుకుంటూ ఇంటి వేపు నడుస్తున్నాడు; హఠాత్తుగా ఏదో జ్ఞాపకం వచ్చిన వాడిలా జేబులో చెయ్యి పెట్టాడు; చేతికి రెండు రూపాయల నోటు గరగరమంటూ తగిలింది.

దాన్ని మరోసారి సంతృప్తిగా చూసుకుని ఈలలు వేసుకుంటూ హుషారుగా నడుస్తున్నాడు రాము!

ఇవ్వాళ వుదయం లేచి ఎవరి ముఖం చూశాడో గానీ, అనుకోకుండా రెండ్రూపాయల నోటు.... అందునా సరికొత్తది.... కంబడింది.

తన జేబులో ఏనాడూ పది పైసలు కూడా వుండేవి; ఆ నోటుని చూడగానే, వెనకా, ముందూ చూడకుండా గబుక్కున జేబులో పెట్టుకున్నాడు.

ఇక రెండ్రూపాయల్ని ఎలా ఖర్చుపెట్టాలా? అనేది ఒక సమస్యగావుంది రామూకి!

అటు ప్రక్క నుండి కమ్మటి నేతి వాసన గుప్పున కొట్టింది: రామూ తల త్రిప్పి చూశాడు!

"ఒక కిలో హల్వా కట్టండి!"

"నాకు అరకిలో మైసూర్‌పాక్!"

ఎవరో షాపు యజమాన్ని అడుగుతున్నారు.

ఆ మాటలు వినగానే రామూకి నోరూరింది: ఎన్నాళ్ళ నుండో హల్వా తినాలనుకు టున్నాడు! ఈ రెండ్రూపాయలో హల్వా కొనుక్కుంటే....

ఇంతలో........

"నేడే విడుదల.... పంచరంగుల చిత్రం మీ అభిమాన హీరో నటించిన ఈ ఏటి మేటి చిత్రం.... మీ అభిమాన థియేటరులో....

సినిమా బండీలో కూర్చున్న కుర్రాడు బిగ్గరగా అరుస్తున్నాడు:

రాము మనసు అటు మళ్ళింది:

తన అభిమాన హీరో చిత్రం ఈరోజే విడుదల. ఈ రెండ్రూపాయల్తో ఆ సినిమా చూడాలి....

ఎవడో "బేవ్" మని త్రేన్చుకుంటూ హోటల్లోంచి బయటికి వచ్చాడు:

రాము అటువేపు చూశాడు.

"హోటల్ అలంకార్" నియాన్ లైటు అక్షరాలు మెరుస్తూ కన్పించాయి.

రాము కడుపులో ప్రేవులు కరకరమన్నాయి; హోటల్ కెళ్ళి చపాతి తినాలన్పించింది;

మళ్ళీ వెంటనే— తాను తినాలనుకున్న హల్వా, చూడాలనుకున్న సినిమా జ్ఞాపకం వచ్చాయి:

హల్వానా? చిత్రరాజమా. చపాతీనా? ఏటూ తేల్చుకోలేకపోతున్నాడు:

తినకెంత సమస్య వచ్చి పడింది;

ఇంకో రెండ్రూపాయలుంటే ఇంత బాధ వుండ పోను; వెధవ బ్రతుకు; తన క్లాస్‌మేట్ రాజు దగ్గర అయిదు రూపాయలకు తక్కువ వుండవు.

తన దగ్గర చిల్లి కానీ కూడా వుండదు; డబ్బు ఇంతుంటే ఖర్చు పెడితే హాయిగా వుంటుంది.

పదిహేనేళ్ళ రామూకు ఆ క్షణంలో జీవితం మీద ఒక్కసారిగా విరక్తి కలిగింది.

ఈ రెండ్రూపాయల్తో విషం కొని చచ్చి పోతే ఎంతో బాగుంటుంది అనుకున్నాడు ఆవేశంగా;

కాని హఠాత్తుగా జ్ఞాపకం వచ్చింది; వచ్చే ఆదివారం రాజు పుట్టినరోజు; ఆరోజు తనకి వాళ్ళింట్లో టీ పార్టీ. ఆ తరాత సినిమా పార్టీ వుంది.


తను కనుక చస్తే. అవి పోతాయి.

తను చావకూడదు– చావడు– అంతే; అనుకుంటూ నిర్ధారించుకున్నాడు.

అయితే ఇప్పుడేం చెయ్యాలి!

మొదటి రోజు సినిమా చూడని బ్రతుకెందుకురా!"

అది కాదురా; మరేమో.... ....!"



"రమ్మంటే నిలుగుతావేంరా? మొదటి రోజు సినిమా ఎంత బాగుంటుందో తెలుసా; రేపయితే దానో కొన్ని రీల్సు కట్ చేస్తారట! మా బాబాయ్ చెప్పాడు!"

ఇద్దరు కుర్రాళ్ళు మాట్లాడుకుంటూ వెడుతున్నారు.

ఆ మాటలు రాముకి నచ్చాయి తిండి ఇవ్వాళ కాకపోతే రేపు తినొచ్చు....కానీ సినిమా రేపటికి పాతదయిపోతుంది.

అందులోనూ తన అభిమాన హీరో నటించిన సినిమా....

సినిమాకే వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు! గబగబా నడిచి అయిదు నిముషాల్లో ఇల్లు చేరుకున్నాడు రాము!

లోపలికి వస్తున్న రాముని చూసి చిన్న తమ్ముడు గుమ్మంలోనే నిలేసి–

"అన్నయ్యా! .... ....!" అంటూ ఏదో చెప్పబోయాడు.

రాము వాడి వంక చూశాడు!

వాడికి ఒంటిమీద చొక్కాలేదు. చినిగిన లాగు....కారుతున్న ముక్కుని చేత్తో తుడుచుని, ఆ చేత్తోనే రాముని పట్టుకోబోయాడు!

వాడిని చూడగానే రాముకి అసహ్యం కలిగింది. తమ్ముడిని తప్పించుకుని లోపలకు వచ్చాడు.

గదిలో కిటికీ ప్రక్కగా నిలబడి. రాము అక్కయ్య జానకి బయటకి చూస్తోంది.

లోపలికి వచ్చిన తమ్ముడిని చూసి–

"రామూ! ఏమిట్రా ఆ సినిమా! వాల్ పోస్టర్ సరిగ్గా కనబడటంలేదు!" అంది!

జానకికి పదహారేళ్ళుంటాయి. రాకుమారి సరదాకు బీదవేషం వేసుకున్నట్లు వుంటుంది. ఎంత సర్దుకున్నా ఓణికి చిరుగులు కనిపిస్తూనే వుంటాయి!

ఆ పిల్లకి అందంగా అలంకరించుకోడం, సినిమాకెళ్ళడం చాలా ఇష్టం.

రెండో కోరిక ఎలాగూ తీరదు కాబట్టి, సాయంత్రం అయ్యేసరికి ముఖం కడుక్కుని, బొట్టు పెట్టుకుని, బట్టలకున్న చినుగుల్ని సరుకుంటూ–కిటికీ దగ్గర కూర్చుంటుంది.

కూర్చుని రోడ్డుమీద పోయే సినిమా బండ్లనీ, ఎదురు గోడమీద అంటించిన పోస్టర్లనీ చూస్తుంటుంది.

రాముని రోజూ పూళ్ళోకి ఏవే సినిమాలు వచ్చాయో అడుగుతుంటుంది.

రెండో తమ్ముడిని వాల్ పోస్టర్లని చింపుకు రమ్మంటుంది. సినిమా కాగితాలు తెమ్మంటుంది. వాటిని చూసుకుంటూ తృప్తి పడుతుంటుంది.

రోజూ అక్క అడిగె ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానం చెప్తాడు రాము.

కానీ ఇవ్వాళ సినిమాకెళ్ళే హడావుడిలో వున్నాడు. టైమవుతోంది. అందునా సినిమా క్రొత్తది.

జానకి ప్రశ్నకి సమాధానం ఇవ్వకుండానే అక్కడ్నుంచి కదిలి లోపలికొచ్చాడు.

పుస్తకాలు ఒక మూలకి విసిరికొట్టాడు. గదంతా చీకటిగా వుంది. ఏదో గబ్బు వాసనొస్తోంది!

అక్కడ నుంచోలేక, వంటింట్లోకొచ్చాడు. వంటింట్లో మూలగా, చెల్లెలూ, తల్లీ గిన్నెలు ముందేసుకుని తోముతున్నారు.

"అమ్మా! కాఫీ" అన్నాడు!

"వస్తున్నారా!" అంది తల్లి చిన్నగా!

"వచ్చి గంటయింది! కాఫీ అయినా ఇచ్చే గతిలేదు" బిగ్గరగా అరిచాడు రాము.

రాము అరిచినా, చిరాకు పడినా, తల్లి పట్టించుకోదు వాణ్ని చూసి చాలా ఆనందంగా ఉంటుంది. రాము ఇంటి పెద్దకొడుకు. ఆ కుటుంబాన్ని వుద్ధరించేవాడు. పెద్ద చదువులు చదివి పెద్ద వుద్యోగం చెయ్యబోతున్నవాడు...

వాడి మీదే ఆవిడ ఆశంతా.... ఆ ఆశతోనే బ్రతుకుతోంది....ఆ కుటుంబమంతా.

చెల్లెలు చేతులు కడుక్కుని వచ్చి, కుంపటి మీద వున్న కాఫీని గ్లాసులోకి ఒంపి ఇచ్చింది.

కాఫీ చల్లగా..... చేదుగా... కషాయంలా వుంది. రాము విసుక్కుంటూనే త్రాగాడు.

"రామూ! ప్రొద్దున మీ నాన్న బియ్యం తెప్పించమని రెండు రూపాయలు ఎక్కడో అప్పు తెచ్చి ఇచ్చారు. దాన్ని గూట్లో పెట్టాను: ఇందాక చూస్తే లేదు. నీకేమైనా కనబడిందా?"

తల్లి మెల్లగా అడిగింది!

రాము వులిక్కిపడ్డాడు! క్షణం వుక్కిరిబిక్కిరయ్యాడు.

కంగారుని కప్పి పుచ్చుకుని .... కోపంతో ఎగిరాడు-నా కెందుకు డబ్బు. ఏన్నడుగతావేం!



చూశా....

ఎమ్.జి.ఎమ్. వారి సినిమా మొదలవడానికి తెరమీద సింహం తల రెండుసార్లు గర్జిస్తుంది.


కొత్తగా ఇంగ్లీషు సినిమాలు చూడ్డం అలవాటు చేసుకున్నాడు అప్పారావు

ఓరోజు తన స్నేహితురాలు అరుణతో సినిమాకెళ్ళాడు.

అది ఎమ్.జి.ఎమ్ చిత్రం కావడంతో సింహం తల రెండుసార్లు కనబడింది.

"అరెరే.... ఈ సినిమా ఇదివరకే చూశాన్నేను...." విచారంగా అన్నాడు అప్పారావు.

—కిషన (హైదరాబాద్)



## ఆరోగ్యసూత్రాలు

"పొద్దునే లేవడం, రెండు మైళ్ళు జోరుగా పరిగెత్తడం, చన్నీళ్ళ స్నానం- ఇవే ఆరోగ్య సూత్రాలు...." గర్వంగా చెప్పాడు గోపాల్.

'ఎంత కాలంనుంచి చేస్తున్నారు!" అడిగాడు రామ్‌పాల్.

"అబ్బే ...రేపట్నుంచి మొదలెట్టాలనుకుంటున్నా...." చెప్పాడు గోపాల్

—పి. హెచ్.వి. ప్రసాద్‌రావు (అరకలకట)

ఈ ఇంట్లో వున్నది నేనొక్కడినేనా ! నీ మిగిలిన అయిదుమంది సంతానాన్ని అడుగు. ఛీ! ఈ ఇంట్లో ఎప్పుడూ ఏదో ఒక గొడవే !" అంటూ దొడ్లో నీళ్ళతొట్టి దగ్గరికు వెళ్ళాడు.

ముఖం కడుక్కున్నాడు ! తల దువ్వుకుని ఇంట్లో నుంచి బయట పడ్డాడు.

"ఒరేయ్ రామూ ! ఏదో కొత్త సినిమా వచ్చినట్లుందిరా ! వచ్చేటప్పుడు సినిమా కాగితం పట్టుకురా : బొమ్మలు చూస్తాను "

జానకి అడుగుతోంది !

వినవనట్టే ముందుకు నడిచాడు రాము !

కాళ్ళు అప్పురా వేపు దారితీశాయి ! కౌంటరు ముందు పెద్ద క్యూ వుంది !

వాల్‌పోస్టర్సు చూస్తూ క్యూలో నిలబడ్డాడు రాము ! జనం తోసుకుంటున్నారు! పోలీసులు లాఠీలతో జనాన్ని వెనక్కి నెట్టుతున్నారు.

"రేపు కాలేజీకెళ్ళగానే రాజుతో తను సినిమా చూశానని చెప్పాలి! వాడి ముఖం అప్పుడెలావుంటుందో ! ప్రతి సినిమా అందరికంటె తనే ముందుచూస్తాడని వాడికి గర్వం ఈసారి ఆ గర్వం అణగిపోతుంది !" రాము ఆలోచిస్తున్నాడు !

ఫస్టు బెల్ మ్రోగింది.

రాము ఆరాటంగా చూశాడు !

ముందు ఇంకా చాలామందీ వున్నారు. తనివ్వాళ సినిమా చూస్తాడో... లేదో !

క్యూ కొద్దికొద్దిగా కదుల్తోంది !

రెండో బెల్ కొట్టారు !

రాము టికెట్టు తీసుకుని హాలు వైపు పరిగెత్తాడు !

* * *

రాము వంటింట్లోకి చొరబడ్డాడు ! ఎక్కడా అన్నం వండిన జాడ కన్పించలేదు !

ఆకలి.... తలనొప్పి నిలవనీయడం లేదు! తల్లి దగ్గరికొచ్చి-అమ్మా ! అన్నమే !" చిన్నపిల్లాడిలా అడిగాడు

"ఎక్కడ వండరా ! రెండ్రూపాయలు కనబడిలేదు ! ఏం చెయ్యను ! నేనెక్కడో పారేశానని మీ నాన్న నన్ను చితకబాదారు " అంటూ ఏడుపు గొంతుతో.... చెయ్యి చాపి రాముకి చూపించింది !

లాంతరు వెలుగులో తెల్లటి చేతిమీద ఎర్రటి వాతలు కన్పించాయి.

ఆవిడ కళ్ళు తుడుచుకుని-

"ఇప్పుడె వస్తానుండు :" అంటూ లేచి వంటింట్లో కెళ్ళింది !

తల్లి మజ్జిగలో వుప్పువేసి తెచ్చిఇచ్చింది ! రాము అదే అమృతంలా త్రాగాడు.

అయినా ఆకలి మంట చల్లారలేదు !

చేసేదిలేక ముందుగదిలో కొచ్చాడు ! పిల్లలు చాప మీద వరుసాగ్గా పడుకున్నారు.

• ఆకలితో నిద్రపట్టడం లేదేమో అటూ, ఇటూ కదుల్తున్నారు.

రాము కూడా చాపమీద ఒరిగాడు. ప్రక్కన పడుకున్న అక్కయ్య కలవరిస్తోంది. "రామూ నన్నెప్పుడైనా సినిమాకి తీసికెళ్ళరా ." అంటూ !

పిల్లలు వుండుండి ఏడుస్తున్నారు : తల్లి దెబ్బల బాధకి సన్నగా మూలుగుతోంది !

రాము కళ్ళల్లో నీళ్లు తిరిగాయి !

తప్పు చేసిన వాడిలా బాధపడ్డాడు !

ఇంతలో రేపట్నించీ పరీక్షలనే విషయం జ్ఞాపకం వచ్చింది.

భయం వేసింది !

బలవంతంగా కళ్ళు మూసుకున్నాడు రాము ! *


అవసరానికి ఆదాయానికి అవకాశం!
భద్రతకు, ఆర్థికాభివృద్ధికి సమగ్ర సాధనం!
సభ్యులవ్వండి! లాభాలకు నాంది పలకండి!

పొదుపుకు మా పిలుపు మీ ఉజ్జ్వల జీవితానికి మలుపు!

దీర్ఘకాలచీట్లు

| గ్రూపుపేరు | చీటి మొత్తం విలువ | వాయిదాలు | సభ్యులు | నెలసరి వాయిదాలు | పాటు పరిమితి 5% కంపెనీ కమీషన్‌తోసహా |
|---|---|---|---|---|---|
| RCA | 1,00,000 | 40 | 40 | 2,500 | 30% |
| RCB | 50,000 | 40 | 40 | 1,250 | 30% |
| RCC | 30,000 | 30 | 30 | 1,000 | 30% |
| RCE | 15,000 | 30 | 30 | 500 | 30% |

సంప్రదించండి:
RCF రావు చిట్‌ఫండ్ కంపెనీ
పెద్దిభొట్లవారివీధి, గవర్నరుపేట, విజయవాడ-520002 PHONE: 72287.
DIMPLE